వర్గీకరణలో సీఎం రేవంత్ పాత్ర శూన్యం

- సుప్రీంకోర్టు తీర్పుతోనే మార్గం సుగమం
- వర్గీకరణ వంకతో జాబ్ క్యాలెండర్ వాయిదాకు యత్నం
- దళితులను ధనవంతులను చేసేందుకే కేసీఆర్ దళితబంధు
- రూ.12 లక్షలకు పెంచుతామని రేవంత్ మోసం చేశారు
- దళితబంధు సాధన సమితి సమావేశంలో ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్‌లోని నివాసంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు వినతిపత్రం సమర్పిస్తున్న దళితబంధు సాధన సమితి నాయకులు

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నమస్తే తెలంగాణ): ఎస్సీ వర్గీకరణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రధాని మోదీ పాత్రేమీలేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. సుప్రీంకోర్టు తీర్పుతోనే మార్గం సుగమమైందని పేర్కొన్నారు. ఎస్సీల వర్గీకరణపై కేసీఆర్ హయాంలోనే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించారని గుర్తుచేశారు. రేవంత్ సర్కారుకు చిత్తశుద్ధి ఉంటే వర్గీకరణపై వేసిన షమీమ్ అక్తర్ కమిషన్ నివేదికను వెంటనే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ పేరిట ఎస్సీల మధ్య పంచాయితీ పెట్టవద్దని, అందరికీ సమ న్యాయం జరిగేలా చూడాలని కోరారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో గురువారం దళితబంధు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోగిల మహేశ్‌తో కలిసి కవిత మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి వర్గీకరణ వంకతో జాబ్ క్యాలెండర్‌ను వాయిదా వేసేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన హామీ మేరకు దళితబంధు నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్ హయాంలో అంబేద్కర్‌కు గౌరవం

రాజ్యాంగ రచనతో అణగారిన వర్గాల అభ్యున్నతికి బాటలు వేసిన మహనీయుడు అంబేద్కర్‌కు కేసీఆర్ సముచిత ప్రాధాన్యమిచ్చారని కవిత అన్నారు. అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నడిమధ్యన ఏర్పాటు చేసి సమున్నతంగా గౌరవించారని పేర్కొన్నారు. కానీ, సీఎం రేవంత్‌రెడ్డి బాబాసాహెబ్ విగ్రహానికి దండవేయకుండా, సందర్శకులను అనుమతించకుండా అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అంబేద్కర్ జయంతిలోగా ఆయన విగ్రహానికి సీఎం, క్యాబినెట్ మంత్రులందరూ దండలు వేయాలని, లేదంటే విగ్రహం చుట్టూ ఉన్న గేట్లను బద్దలుకొట్టి దండలు వేసి గౌరవించుకుంటామని హెచ్చరించారు. పేదరికంలో మగ్గుతున్న దళితులను ధనవంతులను చేసేందుకే కేసీఆర్ దళితబంధు తెచ్చారని కవిత గుర్తుచేశారు.

రేవంత్‌కు పాలన చేతగావడంలేదు..

రేవంత్‌రెడ్డికి పాలన చేతగావడంలేదని కవిత ఎద్దేవా చేశారు. బడ్జెట్‌లో ఎస్సీల అభ్యున్నతికి రూ. 33 వేల కోట్లు కేటాయించి కేవలం రూ. 9,800 కోట్లే ఖర్చు చేశారని అన్నారు. 'రేవంత్‌కు దళితుల సంక్షేమంపై మనసులేదు..నిరుపేదలపై మానవత్వంలేదు..అందుకే కేసీఆర్ పెద్ద మనసుతో శ్రీకారం చుట్టిన దళితబంధు పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారు.' అంటూ విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ 14 నెలల పాలనలో అడుగడుగునా దగాపడ్డ దళితబిడ్డలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని కవిత భరోసానిచ్చారు. మరోమూడేండ్లలో మన ప్రభుత్వమే వస్తుందని, దళితుల తలరాతలు మారుస్తుందని స్పష్టం చేశారు.

> ఎన్నికల ముందర ఓట్ల కోసం దళిత బంధును రూ.10 లక్షల నుంచి రూ.12 లక్షలకు పెంచుతామని ఢిల్లీ నుంచి ప్రియాంకను తీసుకొచ్చి చెప్పించారు. కానీ 14 నెలలు దాటినా పెంపు మాట దేవుడెరుగు కేసీఆర్ ఇచ్చిన రూ.10లక్షలు కూడా ఇవ్వకుండా రేవంత్ మోసం చేశారు.
> – ఎమ్మెల్సీ కవిత

వెలుగులు నింపేందుకే దళితబంధు: కొప్పుల

'కేసీఆర్ ఎన్నికల కోసం దళితబంధు తీసుకురాలేదు.. దళితుల బతుకుల్లో వెలుగులు నింపేందుకే ఈ మహత్తర పథకాన్ని ప్రారంభించారు' అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఉద్ఘాటించారు. అంతటి చిత్తశుద్ధి, ధైర్యసాహసాలు చూపిన నాయకుడు కేసీఆర్ తప్ప దేశంలో మరేవరూలేరని ప్రశంసించారు. కానీ స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుంచి కాంగ్రెస్ దళితులను మోసం చేస్తూనే ఉన్నదని నిప్పులు చెరిగారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, దళితబంధు సాధన సమితి నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, మడికొండ రమేశ్ పాల్గొన్నారు.

ప్రయాగరాజ్‌లోని త్రివేణి సంగమంలో పుణ్యస్నానమాచరిస్తున్న రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర–విజయలక్ష్మి దంపతులు

ఎన్నికల నిబంధనల కేసులు కొట్టేయండి

హైకోర్టులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిటిషన్

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నమస్తే తెలంగాణ): పోలీసులు తనపై నమోదు చేసిన రెండు కేసులను కొట్టేయాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు రెండు వ్యాజ్యాలను గురువారం దాఖలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కాంట్రాక్టర్లు, బిల్డర్ల నుంచి రూ.2500 కోట్లు వసూలు చేసి ఢిల్లీకి పంపారని ఆరోపించడంపై శ్రీనివాసరావు అనే వ్యక్తి ఫిర్యాదుతో బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారని పేర్కొన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారంటూ ముషీరాబాద్ పీఎస్‌లో నమోదైన కేసును కొట్టేయాలని కేటీఆర్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ మరో పిటిషన్ దాఖలు చేశారు.

పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టులో 3న విచారణ

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్‌లో ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యాలపై మార్చి 3న సుప్రీంకోర్టులో విచారణ జరుగనుంది. ఈ విషయాన్ని న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం గురువారం ప్రకటించింది. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ సహేతుకమైన సమయంలో నిర్ణయం తీసుకోవాలనే అంశాన్ని సుప్రీంకోర్టు తేల్చనుంది. ఈ నెల 18న విచారణ జరగాల్సి ఉండగా, ధర్మాసనంలో జడ్జి ఇతర కేసుల విచారణలో ఉండటంతో సాధ్యపడలేదు. విచారణకు తేదీని నిర్దేశించాలని పిటిషనర్ల తరపు న్యాయవాది మోహిత్‌రావు ధర్మాసనాన్ని విజ్ఞప్తి చేశారు. దీంతో కోర్టు మార్చి 3వ తేదీని ఖరారుచేసింది.

గులాబీ దళంలో సమరోత్సాహం

- కేసీఆర్ దిశానిర్దేశంతో రజతోత్సవాలకు సమాయత్తం
- నూతనోత్సాహంతో నేతలు, కార్యకర్తల సన్నాహాలు
- సంస్థాగత నిర్మాణం, సమస్యలపై నిత్య పోరాటాలు
- కేసీఆర్ పిలుపు రెండు వైపులా పదునెక్కిన కత్తి లాంటిది
- బీఆర్ఎస్ శ్రేణులు బరిలోకి దిగితే కాంగ్రెస్‌కు సవాలే
- గులాబీ దళపతి పిలుపుపై విశ్లేషకుల అభిప్రాయాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నమస్తే తెలంగాణ): గులాబీ శ్రేణుల్లో నూతనోత్తేజం తొణికిసలాడుతున్నది. పార్టీ 25వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న నేపథ్యంలో ఏడాదంతా రజతోత్సవాలు ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బుధవారం ఇచ్చిన పిలుపుతో రాష్ట్ర వ్యాప్తంగా గులాబీ శ్రేణుల్లో ఉద్యమస్ఫూర్తి తొణికిసలాడుతున్నది. తెలంగాణ భవన్‌లో జరిగిన కీలక సమావేశంలో శ్రేణులకు కేసీఆర్ కీలక సందేశాలు ఇచ్చారు. బీఆర్ఎస్ సాధారణ రాజకీయ పార్టీ కాదని, అధికారం కోసం అర్రులు చాస్తూ ఏ ఎండకు ఆ గొడుగుపట్టే వేదిక కాదని స్పష్టంచేశారు. రాజకీయ పార్టీకి గెలుపోటములు సహజమని, అధికారంలో ఉన్నప్పుడు పొంగిపోవడం, అధికారంలో లేనప్పుడు కుంగిపోవటం బీఆర్ఎస్ డీఎన్ఏలోనే లేదని పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలవటం, ఓడిపోవడం సర్వసాధారణ విషయమని చెప్పారు. కేసీఆర్ పిలుపు, బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం చూస్తుంటే ప్రజలకు బీఆర్ఎస్ శ్రీరామరక్ష అని మరోసారి స్పష్టమవుతున్నదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.

ప్రజలు గెలవాలి.. తెలంగాణ నిలవాలి

ఎన్నికల్లో పార్టీలు కాదని, ప్రజల ఆకాంక్షలు గెలవాలని అసెంబ్లీ ఎన్నికల సమయంలో కేసీఆర్ ప్రతీ సభలో చెప్పారు. కానీ కాంగ్రెస్ ఇచ్చిన అలవికాని హామీలతో కేవలం 2.04 శాతం ఓట్లతో అధికారం కోల్పోయింది. లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా సాధించకలేకపోయింది. దీంతో బీఆర్ఎస్ పని అయిపోయిందని, ప్రజాక్షేత్రంలో నిలవటం కష్టమని కాంగ్రెస్, బీజేపీ నేతలు వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత గులాబీ శ్రేణుల్లో ఒకింత నైరాశ్యం నెలకొన్నదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తంచేశారు. కానీ బీఆర్ఎస్‌లో ఆ నిరాశ ఎంతోకాలం కొనసాగలేదని, అతితక్కువ కాలంలోనే తేరుకొని ప్రజా జీవనంతో పార్టీ మమేకమైందని ఆ తర్వాతి పరిణామాలతో స్పష్టమైందని చెప్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ ఆశ్చర్యపడేలా ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ దూసుకెళ్లిందని స్పష్టంచేస్తున్నారు. రైతులు, మహిళలు, వృద్ధులు, కార్మికులు, యువత బీఆర్ఎస్ వైపు తిరిగి చూడటం మొదలుపెట్టారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాల పరిరక్షణే ఆయువుపట్టుగా రాష్ట్రంలో ఉన్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని గడిచిన 14నెలల కాలంలో పరిణామాలే నిదర్శనంగా నిలుస్తున్నాయని ప్రజలు స్పష్టంచేస్తున్నారు.

కదిలివస్తున్న ఆత్మబంధువులు

అధికారం లేకపోతే రాజకీయాల్లో నిలవలేమని భావించిన కొంతమంది రాజకీయ నాయకులు, పదవుల కోసం బీఆర్ఎస్‌ను వీడారు. మరికొందరు అంటీముట్టనట్టుగా దూరంగా ఉన్నారు. తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణలో బీఆర్ఎస్ మాత్రమే చాంపియన్ అని గుర్తించిన రాజకీయ పార్టీలు, మేధావులు కేసీఆర్ పిలుపుతో గులాబీ దళానికి చేరువ అవుతున్నారు. 'బీఆర్ఎస్ 25 ఏండ్ల ఆవిర్భావ ఉత్సవాలంటే కేవలం పార్టీకి సంబంధించినవి కాదు. యావత్ తెలంగాణ సమాజం ఉజ్వల ప్రస్థానం. అందులో పార్టీగా శ్రేణులున్నా మనల్ని నడిపించిన ప్రజలు, ఆ ప్రజల కష్టసుఖాల్లో భాగమైన ప్రతీవ్యక్తి మనకు ఆత్మీయులే. ఎక్కడికక్కడ అందరినీ కలుపుకొని ముందుకు సాగాలి. మనకు రాజకీయాలు ముఖ్యంకాదు. తెలంగాణ ప్రయోజనాలే ముఖ్యం' అని కేసీఆర్ స్పష్టంచేశారు. కేసీఆర్ ప్రకటన రాష్ట్రవ్యాప్తంగా విస్తృత చర్చకు దారితీసింది. కాంగ్రెస్‌ను కలవరానికి గురి చేస్తున్నదని, ఆ పార్టీ నేతల వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని విశ్లేషకులు చెప్తున్నారు.

రజతోత్సవం.. సమరనామ సంవత్సరం

బీఆర్ఎస్ రజత్సోవాలు శ్రేణుల్లో ఉద్యమకాలం నాటి ఉత్సాహం ఆవిష్కరిస్తుందని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. 'కేసీఆర్ బయటకు రానంత వరకే రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ ఆటలు సాగుతాయి. ఆయన వ్యూహాలు, ఎత్తుగడలను చూసి తట్టుకోవటం ఆ పార్టీలకు కష్టం' అని సామాజిక విశ్లేషకులు అభిప్రాయాలు వ్యక్తంచేస్తున్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, ప్రజల్లో ఉండటం, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టడం ప్రధాన కర్తవ్యాలుగా కేసీఆర్ పిలుపుతో శ్రేణుల్లో జోష్ నెలకొంది. కేసీఆర్ ఇచ్చిన టాస్క్ రెండువైపులా పదునెక్కిన కత్తి లాంటిదని, ఆ పదునను తట్టుకొని నిలబడం ప్రభుత్వానికి సవాలేనని విశ్లేషకులు చెప్తున్నారు. కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయం మాత్రమే చేయటంలేదని, సందర్భోచితమైన కార్యాచరణ రూపొందిస్తూనే ఉన్నారని తాజా పరిణామాలు తేల్చిచెప్తున్నాయని రాజకీయ విశ్లేషకులు ఉదహరిస్తున్నారు.

కేసీఆర్ గళం.. బలమైన దళం

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మార్గదర్శకత్వంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, సబితాఇంద్రారెడ్డి, సత్యవతిరాథోడ్, వేముల ప్రశాంత్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, నిరంజన్‌రెడ్డి, శాసనమండలిలో ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో పాటు ప్రజాప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యేలు ఎక్కడికక్కడ ప్రజాసమస్యలపై పోరాటం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వంపై ప్రశ్నాస్త్రాలు నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచితంగా తీసుకున్న చాలా నిర్ణయాలను బీఆర్ఎస్ పోరాటం వల్ల వెనక్కి తీసుకునేలా చేసిందని వివిధ రంగాల నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని బీఆర్ఎస్ మొదట్లో భావించింది. కాంగ్రెస్ ప్రభుత్వం దుందుడుగా వ్యవహరిస్తూ ఇష్టారీతిగా ప్రజావ్యతిరేక విధానాలను అనుసరించడం వల్ల బీఆర్ఎస్ నిత్యం ప్రజాక్షేత్రంలో నిలుస్తూ ప్రజల హృదయాల్లో తిరిగి తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవటం అప్రతిహతంగా కొనసాగిస్తున్నదని విశ్లేషకులు చెప్తున్నారు.

ఎల్ ఆర్ఎస్ ఫ్రీగా చేయాల్సిందే

- మాటతప్పితే రేవంత్, భట్టి ఉత్తమ్, సీతక్క, కోమటిరెడ్డి, రాజీనామా చేయాలి
- ఒక్కో ప్లాట్‌పై లక్ష చొప్పున వసూలుకు కాంగ్రెస్ కుట్ర
- 25 లక్షల మందిపై ప్రభావం
- సర్కారుపై మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఫైర్

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నమస్తే తెలంగాణ): ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్)ను ఉచితంగా అమలుచేయాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. లేదంటే మాట తప్పినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాజీనామా చేయాలని పేర్కొన్నారు. లేకపోతే ప్రజాక్షేత్రంలో వారికి శిక్ష తప్పదని గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన మాట తప్పడమే అలవాటుగా మార్చుకున్న రేవంత్ సర్కారు ఎల్ఆర్ఎస్ పేరుతో ప్రజలను దోచుకోవడానికి కుయుక్తులు పన్నుతున్నదని మండిపడ్డారు. ఎల్ఆర్ఎస్ ద్వారా ప్రజలపై భారం మోపకుండా కొంత కాలం ఆపగలిగామంటే గతంలో బీఆర్ఎస్ చేసిన పోరాట ఫలితమేనని స్పష్టం చేశారు.

నాడు ఒక మాట.. నేడు మరో మాట

కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట.. ఇప్పుడు అధికారంలో ఉన్నప్పుడు మరో మాట మాట్లాడుతున్నారని ప్రశాంత్‌రెడ్డి ఫైరయ్యారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ తీసుకొచ్చినప్పుడు నానా యాగీ చేసి, తామొస్తే ఉచితంగా చేస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులు, ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని ప్రజలపై సుమారు రూ.20 వేల కోట్ల భారం మోపుతున్నారని ప్రశ్నించారు. ఎల్ఆర్ఎస్‌తో ఒక్కో ప్లాట్‌పై లక్ష రూపాయల చొప్పున వసూలుకు కాంగ్రెస్ నేతలు ప్రణాళికలు రచించారని ఆరోపించారు. క్రమబద్ధీకరణ కోసం సుమారు 25 లక్షల అప్లికేషన్లు వచ్చాయని ప్రభుత్వమే చెప్తున్నదని.. ఈ లెక్కన 25 లక్షల మందికి నష్టం జరుగుతదని స్పష్టం చేశారు.

APPOINTMENT

Sri Chaitanya School
Techno Curriculum
The right mentor for IIT (JEE), Medical, Olympiad & all other Competitive exams
TELANGANA

EMPOWER YOUR GROWTH
WORK WITH THE BEST
Recognition, Name and ATTRACTIVE PACKAGE!

PRINCIPALS	P.G With B.Ed., must have 5-10 years exp. In State/CBSE Board. Salary : 50,000 - 1,00,000
VICE PRINCIPAL / PRE PRIMARY INCHARGE / PRIMARY INCHARGE/ ACADEMIC DEAN	P.G with B.Ed., must have 2-3 years exp. / P.G / Graduates with B.Ed./PPTTC, min. 2 years exp. / P.G / Graduates with B.Ed., min. 3 years exp. / PG/Graduate with B.Ed, with at least 4-6 years exp. Salary : 30,000 - 60,000
TEACHERS FOR IIT / NEET CLASSES MPC, BOTANY & ZOOLOGY	PG/Graduate with B.Ed, with at least 4-6 years exp. Salary : 75,000 - 1,50,000
HIGH SCHOOL TEACHERS (STATE / CBSE & IIT FOUNDATION) (9TH, 10TH CLASSES)	Graduation/Post Graduate with B.Ed. a minimum of 2 yrs relevant experience Salary : 40,000 - 80,000
MIDDLE SCHOOL TEACHERS (STATE / CBSE & IIT FOUNDATION), (6TH, 7TH & 8TH CLASSES)	Graduation/Post Graduate with B.Ed. a minimum of 1 yr relevant experience Salary : 25,000 - 50,000
PRIMARY SCHOOL TEACHERS (I TO V CLASSES)	Graduation/Post Graduate with B.Ed. a minimum of 2 yrs relevant experience Salary : 20,000 - 40,000
PRE PRIMARY SCHOOL TEACHERS	Graduates with B.Ed./PPTTC, min. 1 Yr. relevant experience Salary : 15,000 - 30,000
COMPUTERS & CALLIGRAPHY (Handwriting)	Graduation (freshers can apply) Salary : 25,000 - 40,000
TEACHERS FOR PET, DANCE, MUSIC, KARATE, YOGA, ARTS & CRAFTS	Graduation with B.P.ED or relevant qualification Salary : 20,000 - 30,000
DTP OPERATORS, RECEPTIONISTS & BOARD INCHARGES	Graduation with relevant experience Salary : 15,000 - 25,000
ACCOUNTANTS	B.Com, M.Com, MBA (Freshers/Experienced) Salary : 15,000 - 30,000
STORE INCHARGES	UG/PG (Freshers/Experienced) Salary : 15,000 - 25,000

WALK IN FOR AN INTERVIEW
(with Original Certificates)
On 22nd & 23rd February and 1st & 2nd March 2025
between 9.00 am to 5.00 pm
at the centers mentioned below
(or) mail your resume within a week to :
recruitment@srichaitanyaschool.net
Scan this code for applying job & uploading your resume: scts.in/job

Jubilee Hills	Ph: 8008904841, 9100087384	Sangareddy	Ph: 9912494566, 8978778456
Shamshabad	Ph: 9000915551, 9000942111	Serilingampally	Ph: 9000962518, 9000903675
SR Nagar	Ph: 8008904121, 8978889647	SP Nagar DS	Ph: 8008904833, 8978583706
Suncity	Ph: 9000905208, 9000947700	BS Rao Bhavan	Ph: 9866619835, 9603107220
Adibatla	Ph: 8008904856, 8008904858	KOTI	Ph: 7207702663, 9100113495
Dilshuknagar	Ph: 8008904850, 8008904851	ECIL 1	Ph: 8008904846, 9000979888
Khalsa	Ph: 9100918695, 9100918743	Mehdipatnam	Ph: 8008575165, 8008575142
LB Nagar	Ph: 9000917555, 9000904421	MG Road	Ph: 9000901310, 9000983888
Kompally 4	Ph: 9000934141, 8978145584	Nacharam	Ph: 9000955755, 9000975221
Medchal	Ph: 8008575171, 8008575169	Nallakunta	Ph: 8008900193, 8008575139
Toopran	Ph: 9000925656, 9000976546	Habsiguda 2	Ph: 8978579539, 9000933947
Kukatpally	Ph: 9000925544, 9000944399	Talent RS	Ph: 8008904875, 8008904872

నరకం చూపిస్తం!

మొదటిపేజీ తరువాయి...

ఈ రోజు రాత్రిలోపు లేకుండా చేస్తాం అని బెదిరించారు...' అని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. చంచల్‌గూడ జైలులో రిమాండ్‌లో ఉన్న వంశీకృష్ణ స్వదస్తూరితో రాసిన అఫిడవిట్‌ను న్యాయవాది జక్కుల లక్ష్మణ్ గురువారం నాంపల్లి కోర్టుకు సమర్పించారు.

పిల్లలు బహిర్భూమికి వెళ్లినా కడగనీయలేదు..

పంజాగుట్ట పోలీసులు తనను అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకి తరలించిన తర్వాతగానీ ఆ కేసు పూర్వాపరాలు తనకు తెలియలేదని వంశీకృష్ణ తన అఫిడవిట్‌లో వివరించారు. వాస్తవానికి తాను పోలీసుల ముందు ఏమీ చెప్పలేదని, ఈ కేసులో ఏముందో అసలు పోలీసులు తనకు చదివి వినిపించలేదని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మచ్చ వేణుగోపాల్‌కు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇవ్వాలని తీవ్రంగా ఒత్తిడి చేశారని, అలా చేయకపోతే నీ జీవితం రాత్రిలోపు లేకుండా చేస్తానని, ఉద్యోగం లేకుండా చేస్తానని డీసీపీ, ఏసీపీలు తీవ్ర పదజాలంతో, అసలు రాయలేని భాషలో బూతులు తిట్టారని ఆరోపించారు. నరకం అంటే ఏందో చూపిస్తామంటూ బెదిరించడమే కాకుండా కేసు గురించి ఏమీ చెప్పకుండా, నేను లాయర్‌ను అడిగి సంతకం చేస్తానని చెప్పినా వినకుండా తన నుంచి సంతకాలు తీసుకున్నారని తెలిపారు. ముఖ్యంగా డీసీసీ విజయ్‌కుమార్ తనను పదేపదే బూతులు తిడుతూ... 'హరీశ్‌రావు, వేణుగోపాల్‌కు వ్యతిరేకంగా చెప్తే నీ ఉద్యోగం నువ్వు చేసుకునే విధంగా చూసుకుంటా. చెప్పకపోతే థర్డ్ డిగ్రీ ఇప్పిస్తా, నీ కుటుంబ పరువు అంతా తీసేస్తా' అంటూ హెచ్చరించారని వంశీకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. తనకు ఆరోగ్యం బాగాలేదని చెప్పినా వినిపించుకోకుండా విపరీతంగా తిట్టారని, పొద్దున నుంచి సాయంత్రం వరకు అన్నం కూడా పెట్టలేదని తెలిపారు. ఏసీపీ మోహన్‌కుమార్, ఎస్సై శివశంకర్ తనను కుటుంబంతో ఉన్నానని కూడా చూడకుండా అనుచితంగా వ్యవహరించారని ఆరోపించారు. రెండు, మూడేండ్లు ఉన్న తన పిల్లలతో సహా తన భార్యను అర్ధరాత్రి ఒకటిన్నర వరకు పోలీస్ స్టేషన్‌లో ఉంచారని, కనీసం పిల్లలు బహిర్భూమికి వెళితే కడిగేందుకు కూడా అవకాశం ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని వంశీకృష్ణ తన అఫిడవిట్‌లో వివరించారు. తనకు కాలేయ సంబంధిత అనారోగ్య సమస్య ఉందని, ఆరోగ్యం బాగాలేనందున ఈ నెల 19న గాంధీ దవాఖానకు వెళ్లానని, అయినప్పటికీ అవేవీ పరిగణనలోకి తీసుకోకుండా తనను అరెస్టు చేశారని తెలిపారు. ఇదంతా తన ఇష్టపూర్తిగా ఇస్తున్న అఫిడవిట్ అని పేర్కొన్న వంశీకృష్ణ తనకు న్యాయం చేయాల్సిందిగా న్యాయమూర్తిని కోరారు.

ముగ్గురికి బెయిల్ మంజూరు

ఫోన్ ట్యాపింగ్ కేసులో రిమాండ్ ఖైదీలుగా చంచల్‌గూడ జైలులో ఉన్న తెల్జీరు వంశీకృష్ణ, తొడుపునూరి సంతోష్‌కుమార్, బండి పరుశరాములకు 14వ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ సౌమ్య గురువారం బెయిల్ మంజూరు చేశారు. రూ.20వేల చొప్పున ఇద్దరి జమానత్‌లను కోర్టుకు సమర్పించాలని ఆదేశించారు. వారి పాస్‌పోర్ట్‌లను పాస్పోర్టులను కోర్టుకు అప్పగించాలని, విచారణాధికారికి సహకరించాలని కోర్టు షరతులు విధించింది. ఈ సందర్భంగా నిందితుల తరపు న్యాయవాది సమర్పించిన హైకోర్టు ఉత్తర్వుపై పీపీ అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో మేజిస్ట్రేట్ కల్పించుకుంటూ..హైకోర్టు ఉత్తర్వును బేఖాతరు చేయలేమంటూ పీపీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో చంచల్‌గూడ జైలులో రిమాండులో ఉన్న ముగ్గురు శుక్రవారం విడుదల కానున్నారు.

పోలీసు ఉన్నతాధికారులపై కేసు నమోదుకు చర్యలు : న్యాయవాది

వంశీకృష్ణ దాఖలుచేసిన అఫిడవిట్‌పై తగు నిర్ణయం తీసుకుని ఏసీపీ, డీసీపీలపై కేసు నమోదు చేయనున్నట్టు న్యాయవాది కిరణ్‌కుమార్ మీడియాకు వెల్లడించారు. హైకోర్టు జారీచేసిన ఆదేశాల మేరకు పోలీసుస్టేషన్‌కు వెళ్లిన వంశీకృష్ణను చిత్రహింసలకు గురిచేయడం చట్టవ్యతిరేకమని అన్నారు. అసభ్యంగా దూషించి, మాజీ మంత్రి హరీశ్‌రావుకు వ్యతిరేకంగా అసత్య విషయాలను చెప్పాలని ఒత్తిడి చేయడం అధికారుల దుశ్చర్యలకు నిదర్శనమని విమర్శించారు. తమ ప్రత్యర్థులపై రాజకీయ కక్షసాధిస్తున్న ప్రభుత్వం తరపున అధికారులు పోలీసుస్టేషన్‌లో చిత్రహింసలకు గురిచేశారని పేర్కొన్నారు. 'సంతోష్, పరశురామ్‌లను శనివారం అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. వీరికి నాంపల్లి కోర్టు గురువారం బెయిల్ మంజూరుచేసింది. వంశీకృష్ణ కోర్టుకు అఫిడవిట్ సమర్పించారు. దాని ప్రకారం ఈ కేసులో హరీశ్‌రావు, ఆయన అనుచరుడు మచ్చ వేణుగోపాల్‌ను ఇరికించాలని పోలీసు అధికారులు ప్రయత్నిస్తున్నట్టు స్పష్టమవుతున్నదని న్యాయవాది వివరించారు. ఈ విషయాన్ని హైకోర్టు దృష్టికి కూడా తీసుకుపోయినట్టు చెప్పారు. 'పోలీసు అధికారులపై తదుపరి ఎలాంటి చర్యలు తీసుకోవాలో న్యాయవాదులం కూర్చుని నిర్ణయించుకుంటాం. ముఖ్యంగా వంశీకృష్ణ విడుదలైన తర్వాత ఆయనతో మాట్లాడి మరిన్ని విషయాలు తెలుసుకొని తదుపరి ఏం చేయాలనే దానిపై నిర్ణయించుకుంటాం...' అని కిరణ్‌కుమార్ చెప్పారు.

మధ్యంతర ఉత్తర్వులను సవరించండి

ఫోన్‌ట్యాపింగ్ కేసులో పోలీసుల మధ్యంతర పిటిషన్

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నమస్తే తెలంగాణ): ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్‌గౌడ్ ఫిర్యాదు ఆధారంగా పంజాగుట్ట పోలీసులు నమోదు చేసిన కేసులో దర్యాప్తు నిలిపివేస్తూ ఇచ్చిన ఆదేశాలను సవరించాలని కోరుతూ పోలీసులు గురువారం మధ్యంతర పిటిషన్ దా